# సమైక్యత వజ్రోత్సవాలు విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి





మెదక్, సెప్టెంబర్ 12: నేటినిజం (ప్రతినిధి):ఈ నెల 16 నుండి 18 నిర్వహించనున్న తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హరీష్ కోరారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ సమైక్యతా వజ్రోత్సవ ఏర్పాట్లపై ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్ లతో కలిసి వేడుకల నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 16 న మెదక్, నరసాపూర్ నియోజక వర్గాలలో 15 వేల మందితో ర్యాలీలు నిర్వహించుటకు ఆర్.డి.ఓ. లను నోడల్ అధికారులుగా నియమించామని వారు సంబంధిత శాసనసభ్యుల సూచనల మేరకు రూట్ మ్యాప్ రూపొందించుకొని ర్యాలీలు ఏర్పాటు చేయాలని అన్నారు. మెదక్ పట్టణంలో మునిసిపల్ కార్యాలయం నుండి జూనియర్ కళాశాల వరకు, నరసాపూర్ లో కార్యాలయం నుండి అల్లూరి సీతామారాజు గురుకుల పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించాలని, ర్యాలీలో జాతీయ పతాకాలు రెపరెపలాడాలని అన్నారు. ఇట్టి ర్యాలీలో కళాశాల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనే చూడాలని , 5 మంది చొప్పున ర్యాలీ వరుస ఏర్పాటు చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా ర్యాలీ సాగేలా చూడాలని అన్నారు. ఆయా నియోజక వర్గాలలోని మండలం నుంచి ర్యాలీకి వచ్చే వారికోసం బస్సులు/స్కూల్ బస్సు లు ఏర్పాటు చేయాలని ఆర్. ట. ఐ. ఓ. కు సూచించారు. ర్యాలీ అనంతరం జరిగే సభకు సరైన వేదిక ఏర్పాటు చేసి సభను విజయవంతం చేయాలని అన్నారు. ర్యాలీ, సభలకు అంబులెన్స్ లు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి సూచించారు. ర్యాలీలో పాల్గొన్న అందరికీ రుచికరమైన భోజనం అందించాలని, రద్దీ కాకుండా ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ఇందుకు సరైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.

ఆర్.డి.ఓ. డి.ఎస్పీ,ఆర్.ట్.ఓ. లు సమన్వయంగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. సెప్టెంబర్ 17 న కలెక్టరేట్ లో జాతీయ పతాకావిష్కరణ ఉంటుందని, అనంతరం హైదరాబాద్‌లో ఆదివాసీ భవన్, బంజార భవన్‌లను ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా నుండి షెడ్యూల్డ్ తెగల వారు పాల్గొనేందుకు సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల జాబితా సిద్ధం చేయాలని, ప్రతి మండలం నుండి బస్సులు పంపేలా , ఆ బస్సుకు ఇద్దరు లైజన్ అధికారులు, ఒక కానిస్టేబుల్ ఉండేలా చూడాలని కలెక్టర్ మండల పరిషద్ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 18 న కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో కవిసమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలు, సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, ఆ కార్యక్రమాలను పర్యవేక్షించవలసినదిగా జిల్లా సైన్స్ అధికారి రాజీ రెడ్డి కి సూచించారు. జిల్లా లో మరియు నియోజక వర్గంలో ప్రతి బిల్డింగ్ కు14 నుండి 18 వరకు ట్రై కాలర్స్ లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రోహిణి ప్రియదర్శిని ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా రోడ్డుకు ఒక ప్రక్కగా ర్యాలీ సాగేలా చూడాలని అన్నారు. వివిధ ప్రాంతాల నుండే వచ్చే బస్సులు, వాహనాలు, అధికారుల వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. సభాస్థలి వద్ద సీటింగ్ ఏర్పాటు, బ్యారికేడింగ్ పక్కాగా ఏర్పాటు చేయాలని, భోజనాల రద్దీ లేకుండా ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. లు సాయి రామ్, వెంకట ఉపేందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్ గౌడ్, డిఎస్పీ సైదులు, యాదవ రెడ్డి, జిల్లా పరిషద్ సీఈఓ శైలేష్, డి ఎం అండ్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు, డీఈఓ రమేష్ కుమార్, జిల్లా యువజన సంక్షేమాధిఆరి నాగరాజ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ .,బి.సి. అభివృద్ధి అధికారి కేశూరం, జిల్లా గిరిజన సంక్షేమాధికారి జెంలా , మెప్మాయా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందిర , మునిసిపల్ కమిషనర్లు, ఎం.పి .డి.ఓ.లు, ఏం.ఈ.ఓ.లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరం పిల్లలేదని, పిల్లల భద్రత, రక్షణ వారిని ఆరోగ్యకరంగా తీర్చిదిద్దాల్సిన భాధ్యత మనపై ఉంది

మెదక్, సెప్టెంబర్ 12: నేటినిజం (ప్రతినిధి):భవిష్యత్తు తరం పిల్లలేదని, పిల్లల భద్రత, రక్షణ వారిని ఆరోగ్యకరంగా తీర్చిదిద్దాల్సిన భాధ్యత మనపై ఉందని జిల్లా కలెక్టర్ ఎస్. హరీష్ అన్నారు. ఇటీవల జిల్లాలో చేపట్టిన స్వచ్ఛ గురుకుల కార్యక్రమం విజయవంతమయ్యిందని, ఇదే స్ఫూర్తి ఇకముందు కొనసాగించాలని గురుకుల, సంక్షేమ కళాశాల, పాఠశాలల ప్రధానాచార్యులకు సూచించారు. సోమవారం జిల్లాలోని గురుకులాల ప్రధానాచార్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం రోజు వారీగా నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం, స్నాక్స్, పండ్లు అందించాలని అన్నారు. కాగా స్వచ్ఛ గురుకులాల కార్యక్రమంలో భాగంగా కొన్ని గురుకులాలను పరిశీలించినప్పుడు మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం లేదని గమనించడం జరిగిందని అన్నారు. అలాగే వంట గదిలో తాజా కూరగాయలను షెల్ఫ్ లలో భద్రపరచకుండా క్రింద పోయడం వల్ల బొద్దింకలు, బల్లులు, ఇతర కీటకాలు చేరి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముందని అన్నారు. అంతేగాక ఫుడ్ ఫాయిజన్ అయ్యే అవకాశముందని అన్నారు. వంట గది, భోజన శాల, పరిసర ప్రాంతాలకు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, వంట గదిలో మురుగు నీరు వెళ్లే విధంగా, పరిసరాలలో గడ్డి, చెత్త లేకుండా స్థానిక మునిసిపల్ కమిషనర్, గ్రామ పంచాయతీ సహకారంతో శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. (ఎక్స్పైరీ) గడువు దాటిన వస్తువులను తొలగించాలని, లేకుంటే కాంట్రాక్టర్ పై ఫిర్యాదు చేయాలని సూచించారు. పురుగుల బియ్యం సరఫరా అయితే వెంటనే డి.ఎస్.ఓ. దృష్టికి తేవాలని అన్నారు. గురుకులాలలో మంచినీటి సరఫరా, డార్మెటరీ వంటి చిన్న చిన్న పనులకు కళాశాలకు వచ్చే బడ్జెట్ నుండి పనులు చేపట్టాలని, ఎట్టి పరిస్థితులలో విద్యార్థులకు ఇబ్బందులు కలిగించరాదని అన్నారు. ఇక నుండి ప్రతి నెలా మండల ప్రత్యేకాధికారులు ఆకస్మికంగా గురుకులాలలను తనకి చేస్తారని, ఏవైనాలోటుపాట్లుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్గథానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా పరిషద్ సి.ఈ.ఓ. శైలేష్, డి.ఎస్.ఓ. శ్రీనివాస్, సంక్షేమాధికారులు, ఆర్.డి.ఓ.లు, డి.ఈ.ఓ. జిల్లా యువజన సంక్షేమాధికారి,కళాశాలల ప్రధానాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# లాస్ ఏంజిల్స్‌లోని శ్రీ స్వామి నారాయణ్ ఆలయాన్ని దర్శించిన శ్రీ పియూష్ గోయల్

జకేంద్ర వాణిజ్య, పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి శ్రీ పియూష్ గోయల్ లాస్ ఏంజిల్స్ లోని స్వామి నారాయణ్ ఆలయాన్ని దర్శించారు. బిఎపిఎస్ స్వామినారాయణ్ ఆలయం ప్రపంచవ్యాప్తంగా సమాజానికి గొప్ప సేవచేస్తున్నదని అన్నారు. లాస్ ఏంజిల్స్‌లోని శ్రీస్వామినారాయణ్ ఆలయాన్ని దర్శించిన అనంతరం మంత్రి భారత సంతతి ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

లాస్ ఏంజిల్స్ లోని శ్రీ స్వామినారాయణ్ ఆలయ కాంప్లెక్స్ అందం తనను ముగ్ధుడిని చేసిందని ఆయన అన్నారు. ఈ ఆలయం నెలకొల్పి దశాబ్ద కాలం పూర్తి చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు. ఈప్రాంతంలో చెప్పుకోదగిన స్థాయిలో భారతీయులు ఉండడం, ఈ ప్రాంత అభివృద్ధి, పురోగతికి వారు చేసిన కృషికి ఈ ఆలయం ఇక్కడ ఉండడం ఎంతో సముచితమని ఆయన అన్నారు.

ప్రముఖ్ స్వామి మహరాజ్‌శత జయంతి వార్షకోత్సవం సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తూ మంత్రి, ఇది మనందరికీ ఎంతో ప్రత్యే సందర్భమని, ప్రపంచవ్యాప్తంగా గల ఎంతో మంది వారి ఆశీస్సులు అందుకుని, వారి నుంచి మంచిని నేర్చుకున్నారని అన్నారు.ప్రముఖ్ స్వామి మహరాజ్ జితో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ఎన్నో సంవత్సరాలుగా వారితో కలిసిపలు కార్యక్రమాలలో పాల్గొన్నవిషయాన్ని వారు గుర్తుచేసుకున్నారు. చాలా ఏళ్ల క్రితం ముంబాయిలో జరిగిన ప్రముఖ్ స్వామి మహరాజ్ గారి 75 వ జన్మదినోత్సవాలలో క్రియాశీలంగా పాల్గొనే అవకాశం తనకు దక్కినట్టు ఆయన తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా గల శ్రీ స్వామి నారాయణ్ ఆలయాలను ఎప్పుడూ దర్శించే అవకాశం తనకు దక్కుతూ వస్తోందని శ్రీ గోయల్ అన్నారు. లాస్ ఏంజిల్స్ లోని ఆలయాలు ఎంతో ప్రత్యేకమైనవని, అందంగా ఉన్నాయని, ఒక ప్రణాళిక ప్రకారం వీటి నిర్మాణం చేపట్టి అమలు చేశారని ఆయన అన్నారు. ఈ ఆలయాలను దర్శించినపుడు అద్భుతమైన ఆధ్యాత్మిక భావన కలగడం ఇక్కడి ప్రత్యేకత అని ఆయన అన్నారు.

హిందువుల ఐక్యత,హిందూత్వ స్ఫూర్తిని మరింత ప్రకాశవంతం చేయడంలో , హిందూత్వం ప్రపంచవ్యాప్తంగా ప్రకాశమానం కావడంలో బిఎపిఎస్ కృషి వెలలేనిదని మంత్రి అన్నారు.

ప్రజలు భారతదేశం నుండి వెళ్లి, జీవితంలోని భౌతిక కోణాన్ని గమనించినపుడు తరువాతి తరం మాతృభూమితో అనుబంధాన్ని కోల్పోయే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. అయితే స్వామినారాయణ దేవాలయం ఎక్కడ ఏర్పడిందో అక్కడ ఆధ్యాత్మికత వర్ధిల్లుతుందని, తరువాతి తరం మాతృభూమితో దాని అనుబంధాన్ని నిలుపుకుంటుందని వారు చాలా మంచి అలవాట్లు అలవరచుకుంటారని అన్నారు.. ఈ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా సమాజానికి ఎంతో సేవ చేస్తోందని మంత్రిఅన్నారు.

స్వామినారాయణ్ భగవాన్ ఎల్లప్పుడూ మానవత్వం, ఆధ్యాత్మికత, సమాజ సేవను విశ్వసించేవారని శ్రీ గోయల్ అన్నారు. వారి బోధనలు మానవజాతికి మొత్తంగా మనం తిరిగి ఇవ్వవలసిన దానిపైనే ప్రధానంగా దృష్టిపెట్టేవని తెలిపారు. జ్ఞానం, భక్తి, శ్రద్ధ వంటి వాటిని స్వామి నారాయణ్ మనకు బోధించారని, ప్రముఖ్ స్వామి మహరాజ్ వాటిని ప్రచారం చేశారని, ఇవి ఎన్నటికీ మనతో ఉంటాయని అన్నారు. వారి బోధనలు తనకు నిరంతరం ప్రేరణనిచ్చి మార్గనిర్దేశం చేస్తుంటాయని శ్రీ గోయల్ అన్నారు.

# తెలంగాణలో వచ్చేది బీజేపీనే : ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్



హైదరాబాద్, సెప్టెంబర్ 12: : ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు అని, తెలంగాణ రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న చీడను వదిలించుకునేందుకు మీారం ంతా భాగస్వాములు అయ్యారు అని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా కే లక్ష్మణ్ అన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు విసిగి పోయారు.. ప్రజలకు భరోసా కల్పించేందుకే పాదయాత్ర చేస్తున్నాం అన్నారు. రైతు ఆత్మహత్యల విషయంలో తెలంగాణ 5వ స్థానంలో ఉందని, మంత్రులు, ఎమ్మెల్యేలు కేసీఆర్ కు భజనపరులుగా మారారు అని మండిపడ్డారు. ఎఖీం , విద్యార్థులు, అన్నదాతలు ఆత్మం ఌత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజల దృష్టి మళ్లించేం దుకే జాతీయ రాజకీయాలు అంటూ కేసీఆర్ డ్రామాలు చేస్తున్నాడు అన్నారు.అన్ని ప్రాంతీయ, అవినీతి పార్టీల కూటమితో కేసీఆర్ ఏకమయ్యాడు.. గుంపులుగా వచ్చినా? మోడీ సింగిల్ గానే వస్తాడు అన్నారు. రాజస్థాన్ లో ఎప్పుడు ఎన్నికలు జరిగినా.. 2/3 మెజారిటీతో బీజేపీ గెలుస్తుందన్నారు. రాజస్థాన్ లో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి? రైతు రుణమాఫీ చేయలేదు, రాహుల్ ది భారత్ జోడో యాత్ర కాదు? కాంగ్రెస్ చోడో యాత్ర చేపట్టారన్నారు. ఢిల్లీ లిక్కర్ మాఫియాలో మూలాలు తెలంగాణ లో తేలుతున్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ వేలకోట్ల అవినీతికి పాల్పడ్డాడన్నారు. కేసీఆర్ ఇప్పుడు అపర కుబేరుడు గా మారాడు, తెలంగాణ ఉద్యమానికి ముందు కేసీఆర్ కు ఉన్న ఆస్తులు ఎన్ని ఇప్పుడు ఎన్ని అని ప్రశ్నించారు. హైదరాబాద్ పేరుకు మాత్రమే రాజధాని, వర్షం వస్తే మొత్తం మునిగిపోతుంది అన్నారు. హైదరాబాద్ వాసులు కట్టే పన్నులతో ఎంఐఎం వాళ్లకు మాఫీ చేస్తున్నారు.. పాతబస్తీలో కరెంట్ బిల్లులు వసూలు చేయడం లేదు అని మండిపడ్డారు. బీజేపీ దెబ్బకే సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యతా దినోత్సవం అంటూ వేడుకలు నిర్వహిస్తున్నారు అన్నారు.

# తనోత్ మందిర్ కాంప్లెక్స్‌లో భూమి పూజ , శంకుస్థాపన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజస్థాన్ లో తన రెండు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజున జైసల్మేర్‌లో సరిహద్దు పర్యాటక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా శ్రీ తనోత్ మందిర్ కాంప్లెక్స్ ప్రాజెక్టుకు భూమి పూజ , శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.

మన దేశ సరిహద్దుల రక్షణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన అసమాన ధైర్యసాహసాలుగల సైనికులకు తనోత్ విజయ్ స్థంబ్ వద్ద దేశ ప్రజల తరపున కేంద్ర హోంమంత్రి అమిత్ షా నివాళులర్పించారు.

సరిహద్దు భద్రతా దళం డైరక్టర్ జనరల్, భారత ప్రభుత్వ పర్యాటక శాఖ కార్యదర్శి, పశ్చిమ కమాండ్ అదనపు డైరక్టర్ జనరల్, రాజస్థాన్ ఫ్రానిటీర్ ఇన్‌స్పెక్టర్ జనరల్, పర్యాటక మంత్రిత్వశాఖ ఆర్థిక సలహాదారు ఈ సమావేశానికి హాజరయ్యారు. శ్రీ తనోత్ మందిర్ కాంప్లెక్స్‌ప్రాజెక్టును భారతప్రభుత్వ కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ , సరిహద్దు పర్యాటక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చేపట్టనుంది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో తొలిసారిగా అభివృద్ధి మన సరిహద్దులకు చేరుతోంది. అలాగే సరిహద్దు పర్యాటకానికి సంబంధించి దార్శనిక చర్యల ఫలితంగా సరిహద్దు ప్రాంతాలలోనివశిస్తున్న ప్రజల జీవన ప్రమాణాలు పెరగడమే కాకుండా ఈ ప్రాంతం నుంచి వలసలు లేకుండా పోతున్నాయి. ఆ రకంగా ఈ ప్రాంత భద్రత మరింత పటిష్టమవుతోంది. ఈ దిశగా కేంద్ర హోంమంత్రి 17.67 కోట్ల రూపాయల శ్రీ తనోత్ మందిర్ కాంప్లెక్స్ ప్రాజెక్టుకు సరిహద్దు పర్యాటక అభివృద్ధి కార్యక్రమం కింద జైసల్మేర్ లో శంకుస్థాపన చేశారు. దీనివల్ల శ్రీ తనోత్ మాత మందిరాన్ని దర్శించే యువత మన సైనికుల అసమాన ధైర్యసాహసాల గురించి తెలుసుకునేందుకు వీలు కలుగుతుంది.ఈ ప్రాజెక్టు కింద ఒక విశ్రాంతి గది, ఆంఫీ థియేటర్, ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, పిల్లలకోసం ఒక గది, పర్యాటక అభివృద్ధికి వీలుగా పలు సదుపాయాలు కల్పిస్తారు.

శ్రీ అమిత్ షా తనోత్‌మాత మందిరాన్ని దర్శించి దేశం కోసం, దేశ ప్రజల సుఖసంతోషాలు, శాంతి, సుసంపన్నత కోసం ప్రార్థనలు నిర్వహించారు.

జైసల్మేర్ లోని చరిత్రాత్మక శ్రీ మాతేశ్వరి తనోత్ రాయ్ ఆలయానికి అద్భుత చరిత్ర ఉంది. శత్రువుతో పోరాటంలో తనోత్ మాత సైనికులకు తగిన బలాన్నిచ్చి దేశాన్ని రక్షిస్తుందని విశ్వసిస్తారు.

1965లో భారత్ –పాక్‌యుద్ధ సమయంలో పాకిస్థాన్ శ్రీ తనోత్‌రాయ్ మాత ఆలయ కాంప్లెక్స్ పైఎన్నో బాంబులు వేసింది. తనోత్ మాత మహిమ కారణంగా అందులో ఒక్కటీ పేల లేదు. 1965 నుంచి సరిహద్దు భద్రతా బలగం ఈ ఆలయ కార్యక్రమాలు పర్యవేక్షిస్తోంది. ట్రస్ట్ ద్వారా సరిహద్దు భద్రతా బలగం దీనిని నిర్వహిస్తోంది. ప్రతి రోజు ఉదయం , సాయంత్రం మాతా కీ హారతి, భజన్ సంధ్యను నిర్వహిస్తారు. ఇందులో దేశం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది పాల్గొంటారు. 1971 లో భారత్ –పాక్ మధ్య జరిగిన లోంగోవాల్ సమరంలో సరిహద్దు భద్రతా బలగానికి చెందిన అసమాన ధైర్యసాహసాలు గల సైనికులు లోంగోవాల్ పోస్ట్ వద్ద కీలక పాత్ర పోషించారు.

2021 డిసెంబర్ 04 న ఇండో –పాకిస్థాన్ సరిహద్దులోని ఫార్వర్డ్ పోస్టును కేంద్ర హోంమంత్రి సందర్శించిన విషయం ఈ సందర్భంగా గమనార్హం. ఆ సందర్భంలో వారు బి.ఎస్.ఎఫ్ జవాన్లతో మాట్లాడి అక్కడి కార్యకలాపాలపై వారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.

# పతి గర్భిణీ పౌష్టికాహారం తీసుకోవాలని, బరువు తక్కువ ఉన్న పిల్లలను ప్రత్యేక శ్రద్ధతో బాలామృతం అందించాలి



మెదక్, సెప్టెంబర్ 12: నేటినిజం (ప్రతినిధి):పోషణ మాసం సందర్భంగా ప్రతి గర్భిణీ పౌష్టికాహారం తీసుకోవాలని, బరువు తక్కువ ఉన్న పిల్లలను ప్రత్యేక శ్రద్ధతో బాలామృతం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. హరీష్ సి డి పి ఓ లు, అంగన్‌వాడీ సూపర్వైజర్లుకు , అధికారులను ఆదేశించారు. సోమవారం కొల్లెకటోరెట్ వీడియొ కాన్ఫరెన్స్ హాల్ లో పోషన్ యాం కార్యక్రమాన్ని సమీక్షిస్తూ చిన్నారులలో ఎదుగుదల లేకపోవడం, పోషకాహార లేమి, తక్కువ బరువుతో శిశువు జన్మించడం, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, బాలికల్లో రక్తహీనత లోపలం శాతాన్ని తగ్గించడమే లక్ష్యంగా జాతీయ పోషకాహార కార్యక్రమం పోషన్ అభియాన్ చేపట్టబడిందని అన్నారు. అందులో భాగంగా సెప్టెంబర్ మాసాన్ని పోషన్ మాసంగా నిర్వహిస్తున్నామని అన్నారు.

ఇందులో అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, ఏ.యెన్.ఎం. లు వైద్యుల పాత్ర గణనీయమని అన్నారు. వీరంతా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తించి బరువులు చూస్తూ సరైన పౌష్టికాహారం అందించాలని అన్నారు. జిల్లాలో 5 సంవత్సరాల లోపు 52,300 చిన్నారులున్నారని, అందులో తీవ్ర లోప పోషణతో 2,344 మంది అనగా 5. 32 శాతం, అతి తీవ్ర పోషణ లోపంతో 215 మంది చిన్నారులనగా 1.85 శాతం ఉండడం బాధాకరమని, ఒక్కరు కూడా పోషకాహార లోపంతో బాధపడకుండా అంగన్వాడీ సూపర్ వైజర్లు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోషకాహార లోపం ఉన్న చిన్నారులకు బాలామృతంతో పాటు అదనపు ఆహారాన్ని అందించి సాధారణ స్థితికి తీసుకురావాలని సూచించారు. చిన్నప్పుడే సరైన పౌష్టికాహారం అందించినట్లైతే పిల్లలలో శారీరక ఎదుగుదలతో పాటు చురుకుగా ఉంటారని అన్నారు. సమాజానికి శ్రేష్టమైన మానవ వనరులను అందించుటలో ఆశా వర్కర్లు, ఏ.యెన్.ఎం.లు, అంగన్వాడీ టీచర్లు, వైదులతో పాటు సంబంధిత అధికారులు సమిష్టి కృషి ఎంతో అవసరమని, పిల్లలను సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారు చేసే విధంగా వారి ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు.

గ్రామ, మండల వారీగా బలహీనంగా ఉన్న చిన్నారులు, రక్తహీనత తో బాధపడుచున్న గర్భిణీలు, బాలింతల జాబితా రూపొందించి అందుకను గుణంగా వారిలో ఐరన్, హిమోగ్లో బిన్ బాగుండేలా, అనీమియా లేకుండా , చిన్నారులు పోషణ లోపం లేకుండా చూడాలని కోరారు. ఇది నిరంతర ప్రక్రియగా జరగాలని అప్పుడే ఆరోగ్యవంతులైన భావి పౌరులను సమాజానికి అందించిన వారమవుతామని అన్నారు. అలాగే ప్రతి అంగన్వాడీ కేంద్రం చుట్టూ 5,6 మునగ చెట్లు నాటాలని, ప్రతి కేంద్రం చక్కగా నడుపుతూ మహిళలకు, చిన్నారులకు సేవచేస్తూ శాఖకు మంచి పేరుతేవాలని, జిల్లా యంత్రంగం పూర్తి రక్షణ ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు , జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బ్రహ్మాజీ, సి.డి. పి .ఓ.లు, అంగన్వాడీ సూపెర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో బుక్ మైగోల్డ్. కో ఫ్రాంచైస్ ఆఫీస్ ప్రారంభం

## -ప్రారంభించిన పగడాల నాగరాజు



ఖమ్మం, సెప్టెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని బస్ డిపో రోడ్ నందు బుక్ మైగోల్డ్. కో సంస్థ తెలంగాణ డైరెక్టర్ పప్పుల వేణుగోపాల్, సంస్థ మేనేజర్ శ్రీకాంత్ కోదుమూరి, ఫ్రాంచైస్ ఓనర్ కేశవరపు ప్రవీణ్, జోనల్ మేనేజర్ బి. వెంకటేశ్వర్లు, అద్వర్యం లో ఖమ్మం నగర తెరాస పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, డాక్టర్ స్వర్ణకుమారి, డాక్టర్ గుదిగొండ కిరణ్ కుమార్, మరియు హ్యూమన్ రైట్స్ ఖమ్మం గౌరవ సలహాదారుడు చిలకబత్తిని కనకయ్యలు ఈ ఫ్రాంచైస్ ని ప్రారంభించారు..

ఈ సందర్భంగా పగడాల మాట్లాడుతూ... సామాన్య ప్రజలకు, మధ్యతరగతి కుటుంబాలకు స్వచమైన బంగారాన్ని (24క్యారెట్) అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ సంస్థ యొక్క మొట్టమొదటి ఫ్రాంచైస్ ఖమ్మం లో ఓపెన్ చేసినందుకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, తెనాలి, మహబూబాబాద్, ఫ్రాంచైస్ ఓనర్లు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి : పోలీస్ కమిషనర్



ఖమ్మం, సెప్టెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి): ఫిర్యాదులపై విచారణ చేపట్టి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.

సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన గ్రీవేన్స్ సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన ప్రజా ఫిర్యాదులను పోలీస్ కమిషనర్ స్వీకరించి పరిశీలించి బాధితులతో మాట్లాడారు. బాధితుల ఫిర్యాదులపై తక్షణ చర్యల నిమిత్తం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

సోమవారం వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలు, కుటుంబ తగాదాలకు,ఇతర ఫిర్యాదులు వరకు వచ్చాయి. ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. శిక్షణలో భాగంగా గ్రివేన్స్ కార్యక్రమంలో అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ రాధికా గుప్తా పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ పొంగులేటికి ఆశావర్కర్ల వినతి

ఖమ్మం, సెప్టెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి): తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సోమవారం ఖమ్మం నగరంలోని పలు డివిజన్లకు చెందిన ఆశావర్కర్లు కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నాయకులు మియాభాయ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఉద్యోగ పరమైన వారి సమస్యలను పరిష్కరించాలని, వేతనాలను పెంచాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు తమకు కేటాయించాలని కోరుతూ పొంగులేటికి వినతి సమర్పించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ఆశావర్కర్లు తన ముందు ఉంచిన న్యాయపరమైన డిమాండ్లను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పలు సమస్యలతో బాధపడుతున్న పలువురు పొంగులేటిని కలిసి తమ గోడు విన్నవించుకోగా వారికి ఆర్థికసాయాలను అందజేశారు.

# ఆలయాలకు, ప్రార్థనా మందిరాలకు పొంగులేటి విరాళం

ఖమ్మం, సెప్టెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి): తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం తన క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని పలు ఆలయాలకు, ప్రార్థనా మందిరాలకు విరాళలను అందజేశారు. బోనకల్ మండలం తూటికుంట్ల రామాలయానికి రూ. లక్షను విరాళంగా అందించారు. రఘునాథపాలెం మండలం చింతగుర్తి చర్చికి రూ. 50వేలను, తిరుమలయాపాలెంలోని రజకుల మడేలయ్యా ఆలయానికి రూ. 50వేలను విరాళంగా అందజేశారు.

# బోనకల్ మండలంలో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి

ఖమ్మం, సెప్టెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి): తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం బోనకల్ మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా రావినూతలలో జడిపూడి సైదమ్మ కుమారులు నాగేంద్రకుమార్, ఫణికుమార్లు ఇటీవల చనిపోగా వారి కుటుంబాలను, చేబ్రోలు సీతమ్మ ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయాలను అందజేశారు. పెద్దబీరవల్లి గ్రామంలో చింతల చెర్వు వీరభద్రం దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళ్లర్పించారు. బ్రాహ్మణపల్లిలో ఇటీవల చనిపోయిన దారగాని ప్రభాకర్, జెర్రిపోతుల ఆనందరావు, డెరాల మంగమ్మ, గాదె వెంకటరెడ్డి కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయాలను అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న బాలకృష్ణారెడ్డిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా అనారోగ్యం బారీ నుంచి కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి, జిల్లా నాయకులు బొమ్మెర రామ్మూర్తి, స్థానిక సర్పంచు సైదానాయక్, చిలకా వెంకటేశ్వర్లు, మందడపు తిరుమలరావు, జెర్రిపోతుల రవీందర్, కొమ్మినేని ఉపేందర్, తొండపు వేణు, పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జున్, ఉమ్మినేని కృష్ణ, గాదె సర్వోత్తమ రెడ్డి, తమ్మారపు బ్రహ్మం, సాధినేని రాంబాబు, కన్నెటి సురేష్, గొడుగు కృష్ణ, బి. మురళి, భాగం నాగేశ్వరరావు, తోటకూర వెంకటేశ్వర్లు, బండి వెంకటేశ్వర్లు, ప్రదీప్, వెనిగండ్ల మురళి, బీరేల్లి కృష్ణ, కొరివి సురేష్, చిలకా నాగరాజు, కటారి నాగేశ్వరరావు, చింతలచెర్వు లక్ష్మీనారాయణ, కొడాలి గోవిందరావు, వట్టికూటి సైదులు గౌడ్, గుడిపూడి రజనీకాంత్, ఎయిర్ టెల్ నరసింహారావు, ప్రవీణ్, చావా లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

# దేశంలో సహకార ప్రగతి లక్ష్యంగా కేంద్ర సహకార శాఖ కృషి!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో, కొత్త సహకార మంత్రిత్వ శాఖ 2021 జూలై 6వ తేదీన ఏర్పాటైంది. సహకార రంగం వృద్ధికి మరింత ఊపునిచ్చేందుకు, సహకారంతో సౌభాగ్యం అన్న కలను సాకారం చేసేందుకు సహకార రంగం ప్రయోజనాలకోసమే ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖను రూపొందించారు. కేంద్ర హోమ్, సహకార శాఖ మంత్రి అమిత్ షా క్రియాశీలక నాయకత్వంలో సహకార రంగం అభివృద్ధికోసం సహకార మంత్రిత్వ శాఖ నిర్విరామంగా పనిచేస్తోంది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, భాగస్వామ్య వర్గాల తోడ్పాటుతో ఈ కృషి నిరంతరం కొనసాగుతుంది.

ఈ నేపథ్యంలో రాష్ట్రాల సహకార మంత్రుల రెండు రోజుల సదస్సును కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ నిర్వహించింది. న్యూఢిల్లీలోని విజ్ఞానభవన్‌లో 2022 సెప్టెంబరు 8,9 తేదీల్లో సదస్సు జరిగింది. తొలి రోజున కేంద్ర సహకార శాఖ సహాయమంత్రి బి.ఎల్. వర్మ స్వాగతోపన్యాసం చేశారు. కేంద్ర హోమ్ సహకార మంత్రి అమిత్ షా ప్రారంభోత్సవ ప్రసంగం చేశారు. సదస్సు తొలి రోజున వివిధ రాష్ట్రాల సహకార మంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, పలువురు సీనియర్ అధికారులు, నిపుణులు ప్రసంగించారు. సహకార రంగంలో అనుబంధం పెనవేసుకున్న వివిధ రంగాలకు సంబంధించి తమ ఆలోచనలను, భావనలను వారు వివరించారు.

రెండు రోజుల ఈ సదస్సులో 21రాష్ట్రాల సహకారశాఖల మంత్రులు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి జ్ఞానేశ్ కుమార్, కేంద్ర సహకార సంఘాల రిజిస్ట్రార్, కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి విజయకుమార్, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు, అదనపు ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, ఆయా రాష్ట్రాల సహకార సంఘాల రిజిస్ట్రార్లు ప్రసంగించారు. దేశంలో సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవలసిన చర్యలపై వారు తమ అభిప్రాయాలను, సూచనలను వెల్లడించారు. సహకార రంగంలో తాము అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను గురించి అన్ని రాష్టాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఈ సదస్సులో వివరించాయి.

జాతీయ సహకార విధానం, జాతీయ సహకార సమాచార వ్యవస్థ, సహకార మంత్రిత్వ శాఖ తలపెట్టిన కొత్త పథకాలు, కార్యక్రమాలు తదితర అంశాలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చలు జరిగాయి.

ప్రతి పంచాయతీ పరిధిలో వ్యవసాయ పరపతి సంఘాలు, వ్యవసాయాధారిత ఉత్పత్తులు, తదితర ఉత్పత్తుల ఎగుమతి, సేంద్రియ ఉత్పత్తులకు ప్రోత్సాహం, మార్కెటింగ్, కొత్త రంగాలకు సహకారాన్ని విస్తరించడం తదితర అంశాలపై కూడా చర్చ జరిగింది. ప్రాథమిక వ్యవసాయ, పరపతి సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కంప్యూటరీకరకణతో సహా నమూనాల నిబంధనల (బైలాస్) రూపకల్పన వంటి అంశాలను చర్చించారు. అలాగే, దీర్ఘకాలిక రుణాల కల్పన, పాల సహకర సంఘాలు, మత్స్య సహకార సంఘాలతో పాటుగా ప్రాథమిక సహకార సంఘాలకు సంబంధించిన అనేక ఇతర అంశాలపై కూడా చర్చ జరిగింది. దేశంలో సహకార రంగానికి నిధుల విషయంలో సారథ్యం వహిస్తున్న జాతీయ సహకార అభివృద్ధి సంఘం (ఎన్.సి.డి.సి.) కూడా ఈ సదస్సులో పాల్గొంది. వివిధ రాష్ట్రాల్లోని ప్రాంతీయ డైరెక్టరేట్ల ద్వారా సహకార రంగానికి రుణాలు అందించేందుకు గల అవకాశాలను గురించి ఎన్.సి.డి.సి. ప్రతినిధులు వివరించారు.

కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి జ్ఞానేశ్ కుమార్ మాట్లాడుతూ, దేశంలో సహకార ఉద్యమం శక్తి సామర్థ్యాలను గురించి ప్రధానంగా ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కంప్యూటరీకరణ పథకం కింద చేపట్టిన కార్యక్రమాలను సానుకూలం చేసుకోవాలని, అధునాతన సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ వినియోగానికి చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్రాలకు సూచించారు.

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు,.. సహకార సంఘాల ద్వారా ఎగుమతులకు ప్రోత్సాహం అందించేందుకు కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ పలు చర్యలు తీసుకుంటోందని, 2002వ సంవత్సరపు బహుళ రాష్ట్రాల సహకార సంఘాల చట్టం (ఎం.ఎస్.సి.ఎస్. చట్టం) కింద జాతీయ స్థాయి సహకార ఎగుమతి కేంద్రం రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తోందని అన్నారు. విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖతో కలసి సమన్వయంతో ఈ కేంద్రం పనిచేస్తుందని, దేశంలో సహకార ఉద్యమంతో అనుబంధం పెనవేసుకున్న ఉన్న దాదాపు 30కోట్ల మంది ఎగుమతి సామర్థ్యాలను ఈ కేంద్రం మరింతగా బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. సేంద్రియ ఉత్పాదనలు, నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, సేకరణ, బ్రాండింగ్, మార్కెటింగ్ కోసం ఉద్దేశించిన బహుళ రాష్ట్రాల సహకార సంఘం రిజిస్ట్రేషన్ గురించి కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి వివరించారు.

ప్రపంచ మార్కెట్‌కు ఖాదీ, వ్యవసాయ ఉత్పత్తులు, హస్తకళల ఎగుమతి లక్ష్యంగా బహుళ రాష్ట్రాల ఎగుమతి కేంద్రం ఏర్పాటుకోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, సీడ్ కల్చర్, సేంద్రియ ఉత్పత్తుల మార్కెటింగ్, సర్టిఫికేషన్ కోసం బహుళ రాష్ట్రాల సహకార సంఘాన్ని ప్రభుత్వం రెండు నెలల్లో ఏర్పాటు చేయబోతోందని, దీనితో సేంద్రియ సాగు రైతులకు నేరుగా ప్రయోజనం చేకూరే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇతర ఆర్థిక వ్యవహారాల సంస్థలతో సమానంగా సహకార సంఘాలను పరిగణించడానికి కేంద్ర సహకార మంత్రిత్వశాఖ తగిన చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు.

దేశంలో సహకారంనుంచి సమృద్ధి అనే మంత్రాన్ని సాకారం చేసేందుకు సహకార ప్రాతిపదికతో కూడిన ఆర్థిక వ్యవహారాల నమూనాకు మరింత ప్రోత్సాహం లభించేలా భాగస్వామ్య వర్గాలవారంతా కలసికట్టుగా పనిచేయాలన్న తీర్మానాన్ని ఆమోదించడంతో రెండురోజుల సహకార సదస్సు ముగిసింది.

# గ్రేటర్ నొయెడాలో ఇంటర్ నేశనల్ డెయరీ ఫెడరేశన్ వరల్డ్ డెయరి సమిట్ 2022 ను ప్రారంభించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇంటర్ నేశనల్ డెయరి ఫెడరేశన్ వరల్డ్ డెయరి సమిట్ (ఐడిఎఫ్ డబ్లుడిఎస్) 2022 ను ఈ రోజు న గ్రేటర్ నోయెడా లోని ఇండియా ఎక్స్ పో సెంటర్ ఎండ్ మార్ట్ లో ప్రారంభించారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ప్రపంచం అంతటా పాడి రంగాని కి చెందిన ప్రముఖులంతా ఈ రోజు న భారతదేశం లో గుమికూడటం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆలోచనల ను వెల్లడి చేసుకోవడానికి ప్రపంచ పాడి శిఖర సమ్మేళనం ఒక గొప్ప మాధ్యమం గా మారనుంది అని ప్రధాన మంత్రి అన్నారు. "పాడి రంగం లోని అవకాశాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కు ఉత్తేజాన్ని ఇవ్వడం ఒక్కటే కాకుండా, ప్రపంచం అంతటా కోట్ల కొద్దీ వ్యక్తుల కు ఒక ప్రధానమైనటువంటి జీవనోపాధి వనరు గా కూడా ఉన్నట్లు ఆయన చెప్పారు.

'పశు ధనం' మరియు పాల తో ముడిపడ్డ వ్యాపారం అనేవి భారతదేశ సాంస్కృతిక ముఖచిత్రం లో కేంద్ర స్థానం లో ఉన్నాయని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. ఇది భారతదేశం యొక్క పాడి రంగాని కి విశేష గుణాల ను ఎన్నిటినో ప్రసాదించింది అని ఆయన అన్నారు. ప్రపంచం లో అభివృద్ధి చెందిన ఇతర దేశాల కు భిన్నం గా భారతదేశం లోని పాడి రంగాని కి చిన్న రైతు లు చోదక శక్తి గా ఉన్నారని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. భారతదేశం లో పాడి రంగం "అధికోత్పత్తి" కంటే కూడా "సామాన్య ప్రజానీకం ద్వారా ఉత్పత్తి" అనే వర్ణన ను కలిగివుంది అని ఆయన అన్నారు. ఒకటి, రెండు లేదా మూడు పశువుల ను మాత్రమే కలిగివున్నటువంటి ఈ చిన్న రైతు ల ప్రయాస ల ప్రాతిపదిక న భారతదేశం పాల ఉత్పత్తి లో అతి పెద్ద దేశం గా నిలచింది, మరి ఈ రంగం 8 కోట్ల కు పైచిలుకు కుటుంబాల కు బ్రతుకుతెరువు ను అందిస్తోందని ఆయన తెలియజేశారు.

భారతదేశం లో పాడి వ్యవస్థ కు ఉన్నటువంటి రెండో అద్వితీయమైన లక్షణాన్ని గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, భారతదేశం లో పాడి సహకార సంఘాల యొక్క నెట్ వర్క్ ఎంత భారీది అంటే అటువంటి ఒక ఉదాహరణ ను యావత్తు ప్రపంచం లో మరెక్కడా చూడజాలరు అని పునరుద్ఘాటించారు. ఈ పాడి సహకార సంఘాలు దేశం లో రెండు లక్షల కు పైగా పల్లెల లో, దాదాపు గా రెండు కోట్ల మంది రైతుల వద్ద నుండి రోజు కు రెండు సార్లు వంతు న పాల ను సేకరించి వినియోగదారుల కు అందిస్తున్నాయి అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఈ యావత్తు ప్రక్రియ లో ఎటువంటి మధ్యవర్తి ఉండరు, వినియోగదారుల వద్ద నుండి అందిన డబ్బులో 70 శాతాని కి పైగా డబ్బు నేరు గా రైతుల జేబుల లోకి వెళ్తోంది అని సభికుల దృష్టి కి ప్రధాన మంత్రి తీసుకు వచ్చారు. "యావత్తు ప్రపంచం లో మరే దేశాని కి ఇటువంటి నిష్పత్తి లేదు" అని ప్రధాన మంత్రి అన్నారు. పాడి రంగం లో చెల్లింపుల కు సంబంధించి డిజిటల్ సిస్టమ్ యొక్క ప్రభావశీలత ను గురించి సైతం ఆయన నొక్కి చెప్తూ, ఇది ఇతర దేశాల కు అనేక పాఠాల ను నేర్పగలుగుతుంది అని పేర్కొన్నారు.

ప్రధాన మంత్రి అభిప్రాయం లో, ఈ రంగాని కి ఉన్నటువంటి మరొక విశిష్టత ఏమిటి అంటే, అది ప్రతికూల పరిస్థితుల కు ఎదురొడ్డి నిలవగలిగిన స్వదేశీ జాతులు ఉండడం అనేదే. గుజరాత్ లోని కచ్ఛ్ ప్రాంతాని కి చెందిన బన్నీ గేదె ల జాతి ని ఒక ఉదాహరణ గా ఆయన ప్రస్తావించారు. ముర్రా, మెహసాణా, జాఫ్రాబాదీ, నీలి రవి, మరియు పంఢర్ పురి వంటి ఇతర గేదె జాతుల ను గురించి, అలాగే గీర్, సాహివాల్, రాఠీ, కాంక్ రేజ్, థార్ పర్ కర్ మరియు హరియాణా గోవు జాతుల ను గురించి కూడా ను ఆయన ప్రస్తావించారు.

పాడి రంగం లో మరొక విశిష్టమైన అంశం గా నారీ శక్తి ని గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావించారు. భారతదేశం లో పాడి రంగం లో నిమగ్నమై ఉన్న శ్రమికుల లో 70 శాతం మహిళ లు ఉన్నారు అని ప్రధాన మంత్రి తెలిపారు. "మహిళ లు భారతదేశం పాడి రంగం లో నిజమైన నేత లు, ఇది ఒక్కటే కాదు, భారతదేశం లోని డెయరి కోఆపరేటివ్స్ లో మూడో వంతు కు పైచిలుకు సభ్యులు గా ఉన్నది కూడా మహిళ లే" అని ఆయన వివరించారు. ఎనిమిదిన్నర లక్షల కోట్ల రూపాయల పైచిలుకు విలువ కలిగిన పాడి రంగం వరి మరియు గోధుమల సంయుక్త విలువ కంటే కూడా అధికం గా ఉంది అని ఆయన అన్నారు. దీనికి అంతటికీ భారతదేశం లోని నారీ శక్తి చోదకం గా ఉంది అని ఆయన అన్నారు.

భారతదేశం లో పాడిరంగం లో అవకాశాల ను అధికం చేయడం కోసం ప్రభుత్వం 2014వ సంవత్సరం నాటి నుండి పట్టువిడువక కృషి చేసింది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. దీనితో పాల ఉత్పత్తి లో పెరుగుదల చోటు చేసుకొంది. ఫలితం గా రైతుల ఆదాయం లో వృద్ధి కి అవకాశం లభించింది అని ఆయన వివరించారు. "భారతదేశం 2014వ సంవత్సరం లో 146 మిలియన్ టన్నుల పాల ను ఉత్పత్తి చేసింది. ఇది ప్రస్తుతం 210 మిలియన్ టన్నుల కు పెరిగింది. అంటే పెరుగుదల దాదాపు 44 శాతం మేరకు ఉందన్న మాట" అని ప్రధాన మంత్రి వివరించారు. ప్రపంచం స్థాయి లో 2 శాతం ఉత్పత్తి వృద్ధి తో పోల్చి చూసినప్పుడు భారతదేశం 6 శాతాని కి పైచిలుకు పాల ఉత్పత్తి తాలూకు వృద్ధి రేటు ను నమోదు చేస్తున్నది అని కూడా ఆయన పేర్కొన్నారు.

పాడి రంగం తాలూకు సవాళ్ళ ను పరిష్కరిస్తూనే, ఉత్పత్తి ని పెంచడం పై శ్రద్ధ ను తీసుకొనేటటువంటి ఒక సమతుల్యమైన డెయరి ఇకోసిస్టమ్ ను అభివృద్ధి పరచడం కోసం ప్రభుత్వం పాటుపడుతోందని ప్రధాన మంత్రి అన్నారు. ఈ ఇకోసిస్టమ్ లో రైతుల కు అదనపు ఆదాయం, పేదల సశక్తీకరణ, స్వచ్ఛత, రసాయనిక పదార్థాల కు ఆస్కారం ఉండనటు వంటి సాగు పద్ధతులు, స్వచ్ఛ శక్తి, మరియు పశు సంరక్షణ అనేవి ఒకదానితో మరొకటి పెనవేసు కొన్నాయి అని ఆయన వివరించారు. పల్లెల లో పశుపోషణ మరియు పాడి.. ఈ రెండిటి ని పచ్చదనం తో కూడినటువంటి మరియు స్థిరత్వం కలిగినటువంటి వృద్ధి అనే ఒక శక్తివంతమైన మాధ్యమం గా ఏర్పడేలా ప్రోత్సహించడం జరుగుతోంది అని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రీయ గోకుల్ మిశన్, గోబర్ ధన్ యోజనవంటి పథకాలు, పాడి రంగం లో డిజటలీకరణ, ఇంకా పశువుల కు టీకామందు ను వేయించడం లతో పాటు ఒకసారి వాడిన ప్లాస్టిక్ ను మళ్ళీ మళ్ళీ వినియోగించకుండా నిషేధాన్ని విధించడం వంటి వి ఈ దిశ లో తీసుకొన్న చర్యలు అని ఆయన అన్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం యొక్క వినియోగాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావించి, భారతదేశం పాడి పశువుల అతి పెద్ద సమాచార నిధి ని రూపొందిస్తున్నది. అలాగే ప్రతి ఒక్క పాడి పశువు ను టేగింగ్ చేయడం జరుగుతోంది అని వెల్లడించారు. "పశువుల కు బయోమీట్రిక్ గుర్తింపు ను మేం అమలు పరుస్తున్నాం. ఈ కార్యక్రమాని కి పశు ఆధార్ అనే పేరు ను పెట్టాం" అని ఆయన అన్నారు.

ఎఫ్ పి ఒ స్, మహిళల స్వయంసహాయ సమూహాలు మరియు స్టార్ట్-అప్స్ వంటి వర్ధిల్లుతున్న నవపారిశ్రామికత్వ స్వరూపాల గురించి కూడా ను శ్రీ నరేంద్ర మోదీ ప్రముఖం గా ప్రకటించారు. ఈ రంగం లో ఇటీవలి కాలాల్లో ఒక వేయి కి పైగా స్టార్ట్-అప్స్ ఉనికి లోకి వచ్చాయి అని ఆయన అన్నారు. గోబర్ ధన్ యోజన లో పడిన ముందడుగుల ను గురించి కూడా ఆయన మాట్లాడారు. డెయరి ప్లాంటు లు పేడ నుండి సొంతం గా విద్యుత్తు ను ఉత్పత్తి చేసుకొనే స్థితి కి చేరుకోవాలి అన్నదే లక్ష్యం గా ఉంది అని ఆయన వివరించారు. ఆ విధం గా తయారయ్యేటటువంటి ఎరువు సైతం రైతుల కు సహాయకారి గా నిలుస్తుందని ఆయన చెప్పారు.

సాగు తో ప్రధాన మంత్రి ఒక పోలిక ను చెప్తూ, పశుపోషణకైనా సాగు కు అయినా వైవిధ్యం అవసరం, ఒకే విధమైన పద్ధతి ని పాటించడం అనేది ఏకైక పరిష్కారం కాకపోవచ్చు అన్నారు. ప్రస్తుతం భారతదేశం ఇటు దేశవాళీ జాతుల కు, అటు సంకర జాతుల కు సమానమైనటువంటి ప్రాధాన్యాన్ని కట్టబెడుతోంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. ఇది జలవాయు పరివర్తన కారణం గా వాటిల్లే నష్టం తాలూకు భయాన్ని కూడా తగ్గించగలుగుతుంది అని ఆయన పేర్కొన్నారు.

రైతు ల ఆదాయాన్ని ప్రభావితం చేస్తున్న మరొక ప్రధాన సమస్య ను గురించి కూడా ప్రధాన మంత్రి తన ప్రసంగం లో ప్రస్తావించారు. అది ఏమిటి అంటే పశువుల కు సోకే వ్యాధులు అనేదే. పశువు జబ్బు బారిన పడింది అంటే అది రైతు యొక్క జీవనాన్ని ప్రభావితం చేస్తుంది, అతడి ఆదాయాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. అది పశువు యొక్క సామర్థ్యం పైన, పాలు తదితర ఉత్పాదన ల నాణ్యత పైన కూడా ప్రభావాన్ని చూపుతుంది" అని ఆయన వివరించారు. పశువులన్నిటి కి టీకామందు ను వేయించే దిశ లో భారతదేశం కృషి చేస్తోంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. "మేం 2025వ సంవత్సరానికల్లా అన్ని పశువుల కు గాలికుంటు వ్యాధి కి వ్యతిరేకంగాను, ఇంకా బ్రుస్ లాసిస్ కు వ్యతిరేకం గాను పనిచేసేటటువంటి టీకామందు ను వేయించాలని సంకల్పించాం. ఈ దశాబ్దం ఆఖరు నాటికి ఈ వ్యాధులన్నిటి బారి నుండి విముక్తి ని సాధించాలని మేం లక్ష్యం గా పెట్టుకొన్నాం" అని ప్రధాన మంత్రి అన్నారు. ఇటీవలి కాలం లో లంపి అనే వ్యాధి కారణం గా భారతదేశం లోని అనేక రాష్ట్రాల లో పశుగణాని కి నష్టం ఏర్పడినట్లు ప్రధాన మంత్రి పేర్కొన్నారు. దీనికి అడ్డుకట్ట వేసేందుకు గాను వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల తో కలసి కేంద్ర ప్రభుత్వం శాయశక్తుల ప్రయత్నాలు చేస్తోంది అంటూ ఆయన అందరి కి బరోసా ను కల్పించారు. "మా శాస్త్రవేత్త లు లంపీ స్కిన్ డిజీజ్ కు దేశవాళీ టీకామందు ను కూడా తయారు చేశారు" అని ప్రధాన మంత్రి అన్నారు.

ఈ వ్యాధి వ్యాప్తి ని అదుపు చేయడం కోసం పశువుల సంచారం పై దృష్టి ని సారించేందుకు ప్రయాస లు సాగుతున్నాయి అని కూడా ప్రధాన మంత్రి చెప్పారు. అది పశువుల కు టీకామందు ను వేయించడం కావచ్చు, లేదా మరేదైనా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కావచ్చు.. భారతదేశం పాడి రంగం లో తన భాగస్వామ్య దేశాల నుండి మంచి పద్ధతుల ను నేర్చుకొనేందుకు శ్రమించడం తో పాటు గా తన వంతు తోడ్పాటు ను జత చేయడం కోసం ఎల్లవేళ ల కుతూహలాన్ని కనబరుస్తుంది అని ప్రధాన మంత్రి అన్నారు. "భారతదేశం తన ఆహార భద్రత ప్రమాణాల విషయం లో వేగం గా ప్రతిస్పందించింది" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించే కంటే ముందుగా, పశుగణం రంగం లో అన్ని కార్యకలాపాల ను గమనించడం కోసం ఒక డిజిటల్ సిస్టమ్ ను రూపొందించే పని లో భారతదేశం పడింది అని పునరుద్ఘాటించారు. డిజిటల్ సిస్టమ్ ఈ రంగాన్ని మెరుగు పరచడానికి అవసరమైన సమాచారాన్ని కచ్చితత్వం తో అందించగలుగుతుందని ఆయన చెప్పారు. ఈ తరహా సాంకేతిక పరిజ్ఞానాలెన్నిటి గురించో ప్రపంచవ్యాప్తం గా జరుగుతున్న కృషి ని ఈ శిఖర సమ్మేళనం చాటిచెప్పనుంది. ఈ రంగం లో ప్రావీణ్యాని కి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం వెల్లడి చేసుకొనేందుకు మార్గాల ను సూచించండి అంటూ సమ్మేళనాని కి తరలి వచ్చిన ప్రతి ఒక్కరి కి ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. "భారతదేశం లో పాడి రంగాన్ని సశక్తం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాల లో పాలుపంచుకోవలసింది గా పాడి పరిశ్రమ యొక్క ప్రపంచ నేతల కు నేను ఇదే ఆహ్వానం పలుకుతున్నాను, అంతేకాకుండా ఇంటర్ నేశనల్ డెయరి ఫెడరేశన్ ను వారి యొక్క ఉత్కృష్టమైన కృషి కి మరియు తోడ్పాటు కు గాను నేను అభినందిస్తున్నాను కూడా" అని పేర్కొంటూ, ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమం లో పాలుపంచుకొన్నవారి లో ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్, కేంద్ర మత్స్య పరిశ్రమ, పశు పోషణ మరియు పాడి శాఖ మంత్రి శ్రీ పర్షోత్తమ్ రూపాలా, మత్స్య పరిశ్రమ, పశు పోషణ మరియు పాడి శాఖ శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్; వ్యవసాయం మరియు ఫూడ్ ప్రాసెసింగ్ శాఖ సహాయ మంత్రి శ్రీ సంజీవ్ కుమార్ బాల్యాన్, పార్లమెంటు సభ్యులు శ్రీ సురేంద్ర సింహ్ నాగర్ మరియు డాక్టర్ మహేశ్ శర్మ, ఇంటర్ నేశనల్ డెయరి ఫెడరేశన్ అధ్యక్షుడు శ్రీ పి. బ్రజాలే మరియు ఇంటర్ నేశనల్ డెయరి ఫెడరేశన్ డైరెక్టర్ జనరల్ కరోలిన్ ఏమండ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమం లో 75 లక్షల మంది రైతు లు సాంకేతిక విజ్ఞాన మాధ్యమం ద్వారా జతకలిశారు. నాలుగు రోజుల పాటు అంటే సెప్టెంబర్ 12వ తేదీ మొదలుకొని సెప్టెంబర్ 15వ తేదీ వరకు జరుగనున్న ఐడిఎఫ్ డబ్లుడిఎస్ 2022 లో 'పోషణ మరియు బ్రతుకుతెరువు ల కోసం పాడి పరిశ్రమ' అనే ఇతివృత్తం పై సమాలోచనలు చేయడం కోసం ప్రపంచ దేశాల లోని మరియు భారతదేశం లోని పాడి పరిశ్రమ తో సంబంధం కలిగివున్న పారిశ్రామికవేత్త లు, నిపుణులు, రైతు లు మరియు విధాన రూపకర్త లు సహా, అన్ని పక్షాల వారు గుమికూడనున్నారు.

# ఈనెల 22న కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా పరిషద్ సాధారణ సర్వ సభ్య సమావేశం

మెదక్, సెప్టెంబర్ 12: నేటినిజం ప్రతినిధి):జిల్లా పరిషద్ చైర్ పర్సన్ ర్యాకల హేమలతా శేఖర్ గౌడ్ అధ్యక్షతన ఈ నెల 22 న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో జిల్లా పరిషద్ సాధారణ సర్వ సభ్య సమావేశం జరుగుతుందని జెడ్.పి ముఖ్య కార్యనిర్వహణాధికారి వెంకట శైలేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇట్టి సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజరవుతాయరని, కాబట్టి అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశానికి సకాలంలో హాజరు కావలసినదిగా ఆయన కోరారు.

# మళ్లీ గాడి తప్పిన రిటైల్ ద్రవ్యోల్బణం..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: రిటైల్ ద్రవ్యోల్బణం మళ్లీ గాడి తప్పింది. జూలైలో 6.71 శాతంతో సగటు భారతీయుడికి కాసింత రిలీఫ్ ఇచ్చిన చిల్లర ద్రవ్యోల్బణం ఆగస్టులో తిరిగి కొండెక్కింది. గత నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం ఏడు శాతానికి చేరుకుంది. ఆహార వస్తువుల ధరలు పెరగడమే దీనికి కారణం అని సోమవారం ప్రభుత్వ గణాంకాలు పేర్కొన్నాయి. వినియోగదారుడి ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం.. ఆర్బీఐ సౌలభ్య స్థాయిని దాటేసి.. ఆరు శాతానికి పైగా నమోదు కావడం వరుసగా ఎనిమిదో నెల కావడం గమనార్హం.

ఆహార వస్తువుల ధరలు గత నెలలో 7.62 శాతం పెరిగాయి. జూలైలో 6.69 శాతం కాగా, గతేడాది ఆగస్టులో 3.11 శాతానికి చేరింది. హీట్ వేవ్ పెరిగిపోవడంతో గోధుమలు, బియ్యం, పన్ను ధాన్యాల ధరలు ఎక్కువై భారతీయుల గృహ బడ్జెట్‌పై భారం పెరిగింది. రిటైల్ ద్రవ్యోల్బణంలో 50 శాతం ఆహార ధాన్యాల, వస్తువుల ధరలు కీలకం అవుతాయి.

మరోవైపు భారత్ పారిశ్రామిక ఉత్పత్తి (ఐఐపీ) సూచీ జూలైలో 2.4 శాతం పెరిగింది. 2021 జూలైలో ఇది 11.5 శాతం. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (ఎన్ఎస్వో) రిలీజ్ చేసిన డేటా ప్రకారం జూలైలో ఐఐపీ వృద్ధిరేటు 3.2 శాతానికి చేరింది. మైనింగ్ ఉత్పత్తి 3.3 శాతం పడిపోగా, విద్యుత్ ఉత్పత్తి 2.3 శాతం పెరిగింది. కరోనాను నియంత్రించడానికి దేశవ్యాప్త లాక్‌డౌన్ విధించడంతో 2020 ఏప్రిల్‌లో ఐఐపీ 57.3 శాతం పడిపోయింది.

# ఈ నెల 26 నుంచి పద్మావతి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

తిరుపతి , సెప్టెంబర్ 12: తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఈ నెల 26 నుంచి నవరాత్రి వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలు అక్టోబరు 5వ తేదీ వరకు జరుగనున్నాయి. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. నవరాత్రి ఉత్సవాలు జరిగే రోజుల్లో భక్తులు సంతోషంగా అమ్మవారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ప్రతిరోజూ ఆలయంలోని శ్రీ కృష్ణస్వామి ముఖ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, ఇతర పండ్ల రసాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. సాయంత్రం ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. అక్టోబరు 5వ తేదీ విజయదశమి రోజున శ్రీ పద్మావతి అమ్మవారు విశేషమైన గజ వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు.

నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో 10 రోజుల పాటు కల్యాణోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ అధికారులు రద్దు చేశారు. అదేవిధంగా సెప్టెంబరు 30న లక్ష్మీపూజ, అక్టోబరు 5న అష్టోత్తర శత కలశాభిషేకం సేవలను కూడా రద్దు చేశారు.

# దక్షిణ భారత అభివృద్ధి - హిందీ భాష

14 సెప్టెంబర్ తేదినజాతీయ భాష "హిందీ దినోత్సవం"దేశంలో ఘనంగా నిర్వహించుకోవడం వరిపాటి. 1949 లో భారత రాజ్యంగ పరిషత్ హిందీ కు జాతీయ భాష హోదా కల్పించింది.

ఈ సందర్భంగా దక్షిణ భారతదేశంలో హిందీ అభివృద్ధిపై పరిశీలించడం సముచితం. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో హిందీ భాష వికాసంకై కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిపెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

విద్య, వైద్య, వ్యాపార, పరిశ్రమ రంగాలు అతివేగంగా అన్ని పట్టణ నగరాలకు వ్యాప్తిస్తున్నాయి. ఉద్యోగ ఉపాధి అవకాశాల సంఖ్య పెరుగుతుంది. ఆంగ్ల పరిజ్ఞానంతో పాటు హిందీభాష జ్ఞానం అత్యవసరంగా మారినది. అలాగే ప్రజాపత్రినిధులు, రాజకీయ నాయకులు తమ ప్రాంత అభివృద్ధి గురించి, పార్టీ సిద్ధాంతల గురించి పార్లమెంట్ లో గట్టిగా, సూటిగా వ్యక్తికరించడానికి హిందీభాష జ్ఞానం బాగా ఉపయోగపడుతుంది. అందుకే రాజకీయపార్టీ అధినేతలు తమ పార్లమెంట్ సభ్యులకు హిందీ నేర్చుకోవలసిందిగా సూచిస్తున్నారు. హిందీభాషపై పట్టు సాధించుటవలన వెంకయ్యనాయుడుగారు జాతీయ పార్టీ అధ్యక్షులుగా, ఉపరాష్ట్రపతిగా సమర్ధవంతంగా పనిచేశారు.

దక్షిణ ప్రాంతంలో హిందీ పురోగతిగురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరింత కృషి చేయ్యాలి.

క్రింది సూచనలు అమలు చేస్తే హిందీ శరవేగంగా వికాసం చెందుతుంది.

1. కేంద్ర ప్రభుత్వం అహిందీ ప్రాంతలకు హిందీభాష అభివృద్ధికై ఏటా బడ్జెట్ కేటాయించాలి.
2. రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ భాష అభివృద్ధికి సహాకరించాలి.
3. ఇంటర్మీడియట్, డిగ్రీ మరియు పీ జీ లలో హిందీ ఒక విషయంగా చదివే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం కొంత ఉపకారవేతనం అందించాలి.
4. జూనియర్ కాలేజ్ మరియు డిగ్రీ కాలేజ్ లలో హిందీ అధ్యాపకుల పోష్టులు మంజూరు చేయ్యాలి.
5. అవసరమైన పక్షంలో పార్లమెంట్ సభ్యులకు హిందీభాష పరిజ్ఞానం పెంపొందించుటకు కృషి చేయ్యాలి.
6. ప్రభుత్వ గ్రంథాలయలలో విరివిగా హిందీ సాహిత్య పుస్తకాలు అందుబాటులలో ఉంచాలి.
7. పార్లమెంట్ సభ్యులు తమ నిధి నుండి హిందీ అభివృద్ధికి బడ్జెట్ కేటాయించాలి.

హిందీ దినోత్సవం సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అహిందీ ప్రాంతలలో హిందీ వ్యాప్తికి కృషి చేస్తాయని హిందీభాష ప్రేమికులుగా ఆశ్శిదాం.



- ఎండి.అక్తర్ పాషా,
వ్యవస్థాపక అధ్యక్షులు,
హిందీ అధ్యాపక్ మంచ్ (హమ్),
తెలంగాణ. 9441302914

# ఆల్ ఇండియా ఎక్స్ పారా మిలటరీ న్యాయమైన డిమాండ్లను సాధించుకోవాలని పిలుపు



నేడు ఢిల్లీ కానిస్టూషనల్ క్లబ్ లో ఆల్ ఇండియా ఎక్స్ పారా మిలటరీ (సిఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, ఐటిబిపి, ఎస్ ఎస్ బి మరియు అస్సాం రైఫిల్స్) జవాన్ల యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బూర సైదయ్య గౌడ్ ఆధ్వర్యంలో యూనియన్ రాష్ట్ర నాయకులు సి బి రామకృష్ణ (గౌరవాధ్యక్షులు), జనరల్ సెక్రెటరీ ఎం దేవేందర్, సహాయ కార్యదర్శి కె బిక్షపతి, ఎం కృష్ణ, బి రవి, సింగయ్య మరియు రాజారత్నం గార్లు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి సమావేశంలో పాల్గొన్న యూనియన్ నాయకులు మాజీ జవాన్లకి, సర్వీసులో ఉన్న జవాన్లకి న్యాయంగా రావాల్సిన సదుపాయాల గురించి చర్చించినారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ మాజీ పారా మిలిటరీ నాయకులు చట్టసభలకు ఎంపికై మనకు రావాల్సిన న్యాయమైన డిమాండ్లను సాధించుకోవాలని పిలుపునిచ్చినారు. రాబోయే డిసెంబర్ నెలలో తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాజీ పారా మిలిటరీ జవాన్లు వారి యొక్క కుటుంబ సభ్యులు సర్వీస్ లో ఉన్న జవాన్ల యొక్క కుటుంబ సభ్యులతో హైదరాబాదులో భారీ ర్యాలీ నిర్వహించి తర్వాత సభను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

# విజయవాడ కనకదుర్గమ్మకు మూడు బంగారు కిరీటాలు బహూకరణ



ఎన్టీఆర్, సెప్టెంబర్ 12: విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలిసిన కనకదుర్గ అమ్మవారికి ఓ భక్తుడు భారీ విరాళం అందజేశాడు. వేయి గ్రాములకు పైగా బరువు ఉన్న మూడు బంగారు కిరీటాలను అమ్మవారికి సమర్పించుకున్నాడు. బంగారు కిరీటాల దాతకు ఆలయ ప్రధాన అర్చకుడు వేదాశీర్వచనం చేసి ప్రసాదం అందజేశారు. నవీ ముంబైకి చెందిన జీ హరికృష్ణారెడ్డి విజయవాడ కనకదుర్గమ్మకు బంగారు కిరీటాలను కానుకగా అందించాడు. దాదాపు 1308 గ్రాముల బరువున్న మూడు బంగారు కిరీటాలను కనకదుర్గ ఆలయ ఈఓ భ్రమరాంబకు అందజేశారు. వీటిని అమ్మవారి ఉత్సవ విగ్రహం అలంకరణకు వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. హరికృష్ణారెడ్డి నవీ ముంబైలో రెకాన్ మెరైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను నడుపుతున్నారు. అమ్మవారికి బంగారు కిరీటాలు కానుకగా ఇచ్చిన దాత హరికృష్ణారెడ్డిని ఆలయ ప్రధానార్చకులు వేదాశీర్వాదం చేశారు. అనంతరం అమ్మవారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రం అందజేసి అభినందించారు.






# తెలంగాణ ఊపిరి...కాళోజి

సాగిపోవుటే జీవితం, ఆగిపోవుటే చావు

అంటూ నినదించిన ప్రజా కవి కాళోజీ గారు . మహారాష్ట్ర కర్ణాటక వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని తెలంగాణ యాసనేశ్వాసగా జీవించి తెలంగాణ ఉద్యమంలోకీలకపాత్ర వహించిన వ్యక్తిత్వం కాళోజీకే సొంతం. ఉద్యమాలకు ఊపిరి పోసిన ఘనత కాళోజీగారికే దక్కుతుంది.ఎంత మాట్లాడగలడో అంతే మౌనంగా ఉండే క్షమత కాళోజి గారి సొంతం.హక్కులు అడిగి బాధ్యతలు తెలియజెప్పిన ప్రజా కవి.తన భావాలను సామాన్యులకు అర్థమయ్యే రీతిలో చెప్పిప్రజల గుండెల్లో నిలిచిన ప్రజాకవి .

వేల కత్తులు కూడా చేయలేని పని తన కలంతో చేసి చూపించిన అక్షర యోధుడు..! పోగొట్టుకుంటున్న బతుకును, భాషను కాపాడుకుందామని తెలంగాణ ప్రజలను జాగృతి పరిచిన చైతన్యశీలి...కాళోజి గారు.తెలంగాణ ఆత్మగౌరవం కాళోజీ గారు. కాళోజీ 1914 నా వరంగల్ జిల్లా మడికొండ లో జన్మించారు తండ్రి కాళోజీ రంగారావు తల్లి రామాబాయి.తండ్రి నుంచి మహారాష్ట్ర వారసత్వాన్ని తల్లి నుంచి కర్ణాటక వారసత్వాన్ని పొంది తెలంగాణ కొరకే తన జీవితాన్ని అంకితం చేసి తెలంగాణ ఖ్యాతిని ఇనుమడింప చేసిన తెలంగాణ ఆణిముత్యం .భార్య రుక్మిణీ బాయి కుమారుడు రవి కుమార్. కాళోజీ గారి విద్యాభ్యాసము వరంగల్ మరియు హైదరాబాదులో జరిగింది. భగత్ సింగ్ ఉరితీతకు 1931లో ఆవేదన చెంది తన తొలి కవిత రాశారు. నేను ఇంకా 'న' నుండి 'మ'వరకు కూడా రాలేదు మనం అనుకున్నప్పుడే కదా ముందడుగు అని చాటిన ప్రజాకవి.అవనిపై జరిగే అవకతవకలు చూసి ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు

పరుల కష్టం జూచి కరిగిపోవును గుండె

మాయ మోసము చూచి మండిపోవును ఒళ్ళు' ..అంటూ తన కవితా ఉద్యమంలో ఒక శక్తిగా సాగి ఆంధ్రమహాసభ ఉద్యమంలో చేరారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ యూనియన్లో కలిపే పోరాటంలో కూడా పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. ఎక్కడ అన్యాయం కనిపిస్తే ఆ ఉద్యమంలో చేరి ప్రజలకు కవిగా జనాలు జేజేలు అందుకున్నారు .ఉద్యమ జీవితంలో పలుమార్లు జైలుకు వెళ్లారు.సాగిపోవుటె బ్రతుకు ఆగిపోవుటె చావు అంటూ బతుకు చావుల గురించి ఒక్కముక్కలో తేల్చి చెప్పిన కవి . నా గొడవ కాళోజీ ఆత్మకథ.కాళోజీ పాల్గొన్న పోరాటం మీద వ్రాసారు. తన గురించి తాను రాసుకున్న పుస్తకంలా ఉండి తన జీవిత విశేషాలు తానే స్వయంగా చెప్తున్నట్టుగా ఉంటుంది .ఈ పుస్తకం చదివితే నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిజాం అకృత్యాలను ఎండగడుతూ సహజ శైలితో రాస్తూ సామాన్యులకు చేరువయ్యారు. కాళోజీ తెలుగు, ఉర్దూ హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో అనేక రచనలు చేసి ఖ్యాతి గడించారు. తన కవితల ద్వారా పేదలు, తెలంగాణ ప్రజల ఆవేదన, ఆగ్రహాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. ఆయన రాసిన 'నా గొడవ' సంకలనంలో సమకాలీన సామాజిక సమస్యలను ఏకరువు పెట్టారు. కాళోజీ తన నా గొడవ అనే కవితా సంపుటిని అన్నయ్యకు అంకితం ఇస్తూ ఇలా అన్నాడు.ఎన్నేళ్లు వచ్చినను చిన్నవాడి నటంచు అతి గారాబము తోడ అన్ని సమకూర్చుచును ఆటలకు పాటలకు అవకాశమిచ్చిన అన్నయ్యకు నా గొడవ అంకితము చేతు అని "నా గొడవ" పుస్తకంలో తెలిపారు.ఆంధ్ర సారస్వత పరిషత్ వ్యవస్థాపక సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి సభ్యుడిగా కూడా సేవలందించారు. కాళోజీ సేవలకు గుర్తింపుగా కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరించింది.

'ఏది వ్యవహారికం' ,'ఎవని వ్యవహారికం',

'ఎవ్వని ప్రామాణికం" అంటూ ఎలాంటి వెరపు లేకుండా తన కవిత్వాన్ని రాసిన కవి. పొగట్టుకుంటున్న బ్రతుకును ,భాషను కాపాడుకుందాం అంటూ నినదించిన గొప్ప కవి. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు .తెలంగాణ ప్రభుత్వం ఆయన సేవలకు గౌరవంగా వైద్యవిశ్వవిద్యాలయానికి కాళోజీ నారాయణరావు హెల్త్ సైన్సెస్ యూనివర్శిటీ అని పేరు పెట్టింది.కాళోజీ గారి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన జయంతిసెప్టెంబరు 9 వ తేదిని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించారు. కాళోజి గారు చేసిన సేవలను1972 లో తామ్రపత్ర పురస్కారం; 1968 లో "జీవన గీత" రచనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అనువాద పురస్కారం; బూర్గుల రామకృష్ణా రావు మెమోరియల్ మొదటి పురస్కారం; ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచే 1981లో సత్కారం; "ప్రజాకవి" బిరుదు; ఆంధ్ర ప్రదేశ్ లో అనేక సాహితీ సంఘాలచే సన్మానాలు; రామినేని ఫౌండేషన్ అవార్డు; గాడిచర్ల ఫౌండేషన్ అవార్డు; కాకతీయ విశ్వ విద్యాలయం వరంగల్ వారు 1992 లో డాక్టరేట్; 1996లో సహృదయ సాహితీ విశాఖ వారి గురజాడ అవార్డు; 1996లో కళసాగర్ మద్రాస్ వారి విశిష్ట పురస్కారం పొందారు.మనం రాసే అక్షరాలు ఆలోచింపజేసేవిగా ఉండాలి అని స్ఫూర్తి నింపిన స్ఫూర్తి ప్రదాత . సూటిగా నిక్కచ్చిగా సమాజానికి హితకారిగా నిలచి సమస్యల లోతులోకి వెళ్లి కవిత్వం రాయగలిగే శక్తి ఉన్న అక్షర యోధుడు మన కాళోజి గారు.కాళోజి గారి జయంతి సందర్భంగా వారికి అక్షర నివాళులు.



-సునీత బండారు
9440671530

# ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన గురుకుల బాలికలు



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): ఈ నెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఎల్.ఎం.డి కాలనీలోని మహాత్మా జ్యోతి బాపులే బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో వేములవాడ పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపులే బీసీ గురుకుల పాఠశాల(బాలికలు) విద్యార్థినీలు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ శ్యామల ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు చెందిన పి. శిరీష టీమ్ ఖోఖో లో మొదటి బహుమతి, టేన్నికాయిట్ లో శ్రీజ, దివ్యశ్రీలు మొదటి బహుమతి, చెస్ లో లహరి ద్వితీయ బహుమతి, అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెంలో ఆశ్రిత ప్రథమ, ఎ. గౌతమి ద్వితీయ బహుమతి, 200 మీటర్ల పరుగు పందెంలో బి.రిషిత, బి. ఆశ్రిత, ఎమ్. అమూల్య నిధి,పి. శ్రీజ ప్రథమ బహుమతి, లాంగ్ జంప్ లో బి. రిషిత ప్రథమ, ఈ. కావ్య ద్వితీయ బహుమతి, షాట్ ఫుట్ లో కాత్య, కావ్య ద్వితీయ బహుమతి, అథ్లెటిక్స్ వ్యక్తిగత విభాగంలో ఏ. చేతన, బి. రిషితలు విజేతలుగా నిలిచి ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

ఇదిలావుండగా పిల్లల్లో దాగివున్న ప్రతిభను, క్రీడా నైపుణ్యాలను వెలికితీసి వారు అత్యుత్తమ స్థాయిలో రాణించేందుకు కృషి చేస్తున్న పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయురాలు జ్యోతిని ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, సిబ్బంది అభినందించి శాలువతో ఘనంగా సన్మానించారు.

# టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ అత్యవసర సమావేశం




రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు రాచర్ల లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి రఫీక్, ప్రధాన కార్యదర్శి పాశం భాస్కర్ రెడ్డి వారు మాట్లాడుతూ మేము తీసుకున్న నిర్ణయం రాష్ట్ర నాయకత్వంతో పరిచయాలు లేకపోవడం, సంఘం నియమ నిబంధనలు తెలియకపోవడం మాకు జరిగిన అక్రిడిటేషన్ అంశంలో నష్టాన్ని జీర్ణించుకోలేక బాధతో సభ్యులందరం ఏకమై లాయక్ పాషాను అధ్యక్షుడిగా వద్దు అని నిర్ణయించుకున్నాము. ఈ 31 మంది సభ్యులము జిల్లా ,రాష్ట్ర టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సార్ నాయకత్వంలోనే ఎప్పటిలాగే కొనసాగుతామని అన్నారు. అల్లం సార్ నాయకత్వంలో మేము 2014 నుండి టీయూడబ్ల్యూజే హెచ్ 143 సంఘం బలోపేతానికే పని చేస్తున్నామని తెలిపారు. ఈనెల 10వ తేదీన ప్రెస్ క్లబ్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసుకొని అక్రిడేషన్ కమిటీ మెంబర్ గా ఉన్న సయ్యద్ లాయక్ పాషా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఉన్న సందర్భంలో అక్రిడేషన్ కార్డుల విషయంలో ప్రెస్ క్లబ్ సభ్యులకు నష్టం జరిగే విధంగా సంతకం చేయడం బాధాకరం, దీనిని ప్రెస్ క్లబ్ సభ్యులు అందరూ నిలదీయడం జరిగింది. ఆయన నుండి సరియైన సమాధానం రాకపోవడంతో గత శనివారం రోజున ఆయనను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసుకొని తొలగించడం జరిగిందని తెలిపారు. ఆదివారం రోజున రాష్ట్ర నాయకులను లాయక్ పాషా పిలిపించుకొని సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఆ సమావేశమునకు లాయక్ పాషా ఆయన పైన ఉన్న ఆరోపణను రాష్ట్ర నాయకులు ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు. మిగతా 31 మంది సభ్యుల వారిని విచారించకుండా ఈ 31 మందిని సభ్యులను ఎలా సస్పెండ్ చేస్తారని ప్రశ్నించారు. సోమవారం జరిగిన సమావేశంలో పూర్తి వివరాలను వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు జిల్లా అధ్యక్షులు అయిన రాచర్ల లక్ష్మీనారాయణకు వివరించి వినతి పత్రాన్ని ఆయన ద్వారా ప్రెస్ అకాడమీ చైర్మన్ ,రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ సార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ అన్న వీరి ఇరువురికి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న ప్రెస్ క్లబ్ సభ్యుల తీర్మానించుకున్న అంశాలను తెలుసుకునేందుకు వచ్చానన్నారు. అక్రిడేషన్ కార్డులపై ప్రెస్ క్లబ్ సభ్యులు చిన్న, మధ్య తరహా, బిగ్ పేపర్ ఉన్నవారికి అక్రిడేషన్ కార్డులు రాకుండా చూశారని బాధతో లాయక్ పాషాను ఈ 31 మంది సభ్యులు తీర్మానించుకొని లాయక్ పాషను అధ్యక్షుడిగా తొలగించుకున్న అంశాన్ని నా దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సార్, రాష్ట్ర నాయకులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బుడంకారి మహేష్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ రసూల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ అలీ, ప్రచార కార్యదర్శి ఒడియాల వేణు, కార్యవర్గ సభ్యులు సిహెచ్ దేవరాజ్, ఎస్ వేణు, ప్రెస్ క్లబ్ సభ్యులు దూస రాజేందర్ ,గోగికారి సత్యం, మారుపాక శ్రీహరి ,బండి రజనీకాంత్, సంటి రాజేందర్, బండి శ్రీకాంత్ ,గజ్జల శ్రీనివాస్ ,షబ్బీర్ అలీ, వేణు, అబ్దుల్ జబ్బర్, మామిళ్ల సాయి, అసీం, చందు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరులో పద్మావతి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు..
## 26 నుంచి ఘనంగా నిర్వహణ

తిరుపతి సెప్టెంబర్ 12: తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయంలో ఈనెల 26వ తేదీ నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలు అక్టోబరు 5వ తేదీ దాకా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈఓ ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. నవరాత్రి ఉత్సవాలు జరిగే రోజుల్లో భక్తులు ఇబ్బందిపడకుండా అమ్మవారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఇక.. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు జరుగనున్నాయి. రోజూ ఆలయంలోని కృష్ణస్వామి ముఖ మండపంలో పద్మావతి అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, పండ్ల రసాలతో అభిషేకం చేస్తారు. సాయంత్రం ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. అక్టోబరు 5వ తేదీ విజయదశమి రోజున పద్మావతి అమ్మవారు విశేషమైన గజ వాహనం పై ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు. నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో 10 రోజుల పాటు కల్యాణోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను రద్దు చేస్తున్నట్టు టీటీడీ తెలిపింది. అదేవిధంగా సెప్టెంబరు 30న లక్ష్మీపూజ, అక్టోబరు 5న అష్టోత్తర శత కలశాభిషేకం సేవలను కూడా రద్దు చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించాలి - డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్, ప్రిన్సిపాల్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. కళాశాలలో సోమవారం నాడు హరితహారం లో భాగంగా మొక్కలు నాటి ప్రసంగించారు. కేవలం మొక్కలు నాటడం కాకుండా వాటి పరిరక్షణ బాధ్యతను కూడా చేపట్టాలని సూచించారు. కళాశాలలో జామ, మామిడి, వేప, మర్రి, చిన్న బాదం, అల్లనేరేడు తదితర జాతుల సుమారు 30 మొక్కలను నాటినట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ టి. శ్రీనివాస్, డాక్టర్ ఎన్. రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ సిసి అధికారి డాక్టర్ టి. శ్రీనివాస్, కళాశాల ఏవో అంజాద్ అలీ, ఎన్ఎస్ఎస్ అధికారిణి డాక్టర్ రమాదేవి, కళాశాల ఐక్యూఏసీ సమన్వయకర్త వి. వెంకటేశ్వర్లు, అకాడమిక్ కోఆర్డినేటర్ మధు రాజేష్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ అప్పారీ ఉస్మాని, రాజేష్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శ్రీనివాసులు, నారాయణ, నరసయ్య, కరుణ, దీపిక, అధ్యాపకేతర సిబ్బంది శర్మ, రంజిత్, రాజేందర్, నిర్మల, లక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇబ్బందులు తలెత్తవద్దు..

హైదరాబాద్, సెప్టెంబర్ 12: : ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు అధికంగా ఉన్నాయని, వాతావరణ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాల్లో.. ఇబ్బందులు తలెత్తే ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆదివారం పేట్ బషీరాబాద్‌లోని వినాయక్‌నగర్‌లో మాజీ ఎంపీపీ సన్న కవితతో కలిసి ఆయన పర్యటించారు. వరదనీటి సమస్యకు శాశ్వతంగా నాలా నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

మి గిలి ఉన్న ప్రాంతాల్లో భూగర్భడ్రైనేజీ నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, పార్టీ శ్రేణులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు శాంతినికేతన్‌కు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కలిసి కాలనీలో మంజీర నీటి సరఫరాకు కృషి చేసినందు కు కృతజ్ఞతలు తెలిపారు.

డివిజన్ పరిధిలో బాలాజీ లేఔట్ లైన్ నం. 2కు చెందిన కాలనీవాసులు రూ. 50 లక్షలతో సీసీరోడ్డు పూర్తి చేసిన సందర్భంగా ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు వైభవంగా నిర్వహించాలి : మంత్రి తలసాని

హైదరాబాద్, సెప్టెంబర్ 12: : తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం బీఆర్కే భవన్‌లో మంత్రులు సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఉన్నతాధికారులతో ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 17న పీవీ మార్గ్ నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వస్తామని తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే సభకు సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని అన్నారు.

ర్యాలీ సాగే ప్రధాన కూడళ్లలో జాతీయ పతాకాలతో బైక్ ర్యాలీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సభకు లక్ష మంది వరకు వివిధ జిల్లాల నుండి వస్తారని పేర్కొన్నారు.

జిల్లాల నుంచి వచ్చే బస్సులు, ఇతర వాహనాల పార్కింగ్ కు అవసరమైన ప్రాంతాలను సభా స్థలికి దగ్గరలో గుర్తించి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వచ్చిన వారికి తాగునీరు అందుబాటులో ఉంచాలని చెప్పారు. సభలో గిరిజన, ఆదివాసీ ల సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజెప్పే విధంగా కళా ప్రదర్శనలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఉమ్రా యాత్రతో తిరిగి వచ్చిన కార్పొరేటర్లకు ఆత్మీయ సన్మానం




కరీంనగర్, సెప్టెంబర్ 12: నగరంలోని 47, 54వ డివిజన్ల కార్పొరేటర్లైన మహమ్మద్ షర్ఫుద్దీన్, ఆతిఫ్ ఆతిన లు పవిత్ర ఉమ్రా యాత్రకు వెళ్లి సోమవారం కరీంనగర్ కు తిరిగి వచ్చిన సందర్భంగా వారికి, రామంచ దర్గా ముజావర్ మహమ్మద్ కరీంఖాన్ ఆత్మీయంగా సన్మానించారు. ఈసందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ యావత్తు ఎంఐఎం పార్టీ కుటుంబ సభ్యుల కోసం, కరీంనగర్ నగర ప్రజల కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేసినట్లు తెలిపారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కరోనా పాజిటివ్..

హైదరాబాద్, సెప్టెంబర్ 12: : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. రెండు, మూడు రోజులుగా స్వల్ప దగ్గుతో బాధపడుతున్న కవిత, ఇవ్వాల పరీక్షలు నిర్వహించగా కరోనా పాజిటివ్ అని తేలింది. దీంతో కొన్ని రోజులుగా తనను కలిసిన వారు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అంతేకాదు కొన్ని రోజుల పాటు హోం ఐసోలేషన్ లో ఉండనున్నట్లు ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

# కేవలం 79 రూపాయలకే 12 కొత్త ఫ్లేవర్ ఫన్ పిజ్జాల శ్రేణిని ప్రారంభించిన పిజ్జా హట్

హైదరాబాద్, సెప్టెంబర్ 12: : భారతదేశం యొక్క అత్యంత ఇష్టపడే మరియు విశ్వసనీయ పిజ్జా బ్రాండ్ అయిన పిజ్జా హట్, తన కొత్త ఫ్లేవర్ ఫన్ శ్రేణిలో 12 కొత్త పిజ్జాలను నమ్మశక్యం కానివిధంగా కేవలం 79 రూపాయలకు మాత్రమే అందజేయబోతోంది. ఈ పిజ్జా శ్రేణి, తందూరి, షెజ్వాన్, ఇటాలియన్, చీజీ మరియు క్లాసిక్ వంటి 5 నోరూరించే సాస్ రుచులలో వస్తుంది - ఏడు శాఖాహారం మరియు ఐదు మాంసాహార టాప్ కాంబినేషన్‌లతో జత చేయబడింది, ఖిశ్ర పరిశ్రమలో మిగతా ఇతర పోటీదారులతో పోలిస్తే, ఇది వినియోగదారులకు అత్యంత సరసమైన మరియు విలక్షణమైన ఎంపికగా ఉండబోతోంది.




భారతదేశంలోని గల 700కు పైగా పిజ్జా హట్ స్టోర్‌లలో, డైన్-ఇన్, డెలివరీ మరియు టేక్‌అవేలో ఫ్లేవర్ ఫన్ పిజ్జాలు అందుబాటులో ఉంటాయి. ఫ్లేవర్ ఫన్ శ్రేణి అంతా పర్సనల్ పిజ్జా పరిమాణంలో అందుబాటులో ఉంటుంది. వెజిటేరియన్ వేరియంట్‌లలో పనీర్, స్వీట్ కార్న్, మష్రూమ్, ఆనియన్ మరియు క్యాప్సికమ్‌లలో విస్తృత శ్రేణి టాప్ కాంబోలు ఉన్నాయి. మాంసాహారులు కూడా చికెన్ సాసేజ్, చికెన్ మీట్‌బాల్స్, చికెన్ టిక్కా మరియు చికెన్ పెప్పరోని వంటి అనేక టాప్ ఆప్షన్‌లను కలిగి ఉంటారు. తక్కువ బడ్జెట్ ఉన్న కాలేజీకి వెళ్లేవారు మరియు ప్రారంభ ఉద్యోగం చేసే జెన్ జి ని దృష్టిలో ఉంచుకుని పిజ్జా హట్ ప్రత్యేకంగా ఈ శ్రేణిని ప్రారంభించింది. ఈ యువ వినియోగదారులు వారానికి చాలా సార్లు ఆహారాన్ని ఆర్డర్ చేస్తారు కాబట్టి, వారు సరసమైన ధరతో వివిధ రకాల రుచులను కోరుకుం టారు మరియు ఫ్లేవర్ ఫన్ శ్రేణి వైవిధ్యం మరియు వాల్యూతో ఈ అవసరానికి సరిగ్గా సరిపోతుంది.

లాంచ్ గురించి పిజ్జా హట్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ నేహా మాట్లాడుతూ.. "బ్రాండ్ నుండి మునుపెన్నడూ లేని ధర వద్ద మా ఫ్లేవర్ ఫన్ శ్రేణిని ప్రారంభించడం పట్ల నేను చాలా సంతోషిస్తున్నాను. ఫ్లేవర్ ఫన్‌తో, మేము మా యువ వినియోగదారులకు 'తక్కువ ధరకు ఎక్కువ పిజ్జా'ను అందిస్తున్నాము, తద్వారా వారు తమకు ఇష్టమైన పిజ్జా బ్రాండ్‌ను వారు తరచుగా ఆస్వాదించగలుగుతారు, మరియు తగినన్ని వెరైటీలు ఉండటం వల్ల వారు మరిన్నిసార్లు పిజ్జా హట్‌కి రావాలని కోరుకుంటారు. మరింత నూతనంగా మరియు రోజువారీ బ్రాండ్‌గా మారడానికి ఇది మా ఉత్తేజకరమైన ప్రయాణం యొక్క ప్రారంభం మాత్రమే. పిజ్జా హట్‌ని యువ వినియోగదారులకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి మేము అలాంటి మరిన్ని ఉత్పత్తులు మరియు సేవలను ప్రారంభించేందుకు కట్టుబడి ఉన్నాము," అని అన్నారు.

ప్రముఖ డిజిటల్ మరియు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, మొబైల్ యాప్‌లు, ఓటీటీ వీడియో మరియు ఆడియో ప్లాట్‌ఫారమ్‌లు, ఫృ మరియు ఇన్‌ఫ్లుయెన్సర్ ఔట్రీచ్, ఓఓహ్ మరియు కాలేజీలు, కోచింగ్ కేంద్రాలు, కోవర్కింగ్ మరియు కో-లివింగ్ స్పేస్‌లు, స్టోర్‌లో బ్రాండింగ్, రేడియో మరియు ప్రింట్ పబ్లిసిటీ వంటి యూత్ సెంట్రిక్ లొకేషన్‌లలో ఆన్- గ్రౌండ్ యాక్టివేషన్‌లో 360-డిగ్రీల ఫ్లేవర్ ఫన్ మార్కెటింగ్ ప్రచారాన్ని కూడా పిజ్జా హట్ ప్రారంభించింది. ఈ ప్లాన్‌లో తన భాగస్వామి బ్రాండ్, పెప్సీతో వినూత్న సహకారాలు, అలాగే జొమాటో మరియు స్విగ్గీతో కలిసి అనేక ప్రమోషన్ కార్యక్రమాలు కూడా ఉన్నాయి.

# దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలక పాత్ర పోషిస్తారు..
## ఆశీర్వదించాలని శ్రీవారిని మొక్కుకున్నా: వినోద్‌కుమార్

హైదరాబాద్, సెప్టెంబర్ 12: : దేశ రాజకీయాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక పాత్ర పోషించే విధంగా ఆశీర్వదించాలని వేంటేశ్వరస్వామి వారిని ప్రార్థించినట్లు తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం తిరుమలలో శ్రీవారి నైవేద్య విరామ సమయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన బోయినపల్లి వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ? సీఎం కేసీఆర్ దేశ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తారని, ప్రభంజనం సృష్టించడం ఖాయం అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ సీఎం అయిన తరువాత అనేక పథకాలు ప్రజలకు అందుబాటులో తీసుకుని వచ్చి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపారని అన్నారు.

దేశ రాజకీయాల్లో కేసీఆర్ మంచి పాత్ర ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు వినోద్ కుమార్ పేర్కొన్నారు. చాలా కాలం తరువాత కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, కోవిడ్ కారణంగా రెండేళ్లుగా స్వామి వారిని దర్శించుకోలేక పోయామని చెప్పారు.

ప్రపంచంలో చాలా దేశాలను సందర్శించానని, అయితే శుభ్రత కలిగిన దేవస్థానంగా టిటిడి గొప్పగా ఉందని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యే సందర్భంలో గానీ, ఉద్యమం సందర్భంలో గానీ కేసీఆర్ స్వామి వారి ఆశీస్సులు పొంది కానుకలు కూడా సమర్పించారని వినోద్ కుమార్ తెలిపారు.

# పవన్ కల్యాణ్‌తో వైసీపీ నేత భేటీ.. జనసేనలో చేరికకు రంగం సిద్ధం

అమరావతి, సెప్టెంబర్ 12: : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన వైసీపీ నాయకుడు జనసేన అధినేతతో భేటీ అయ్యారు. త్వరలో ఆయన వైసీపీని వీడి జనసేనలో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జనసేన నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన రాపాక వరప్రసాద్ ప్రస్తుతం జగన్ పార్టీలో కీలక నేతగా ఎదగడంతో.. ఈ నాయకుడు జనసేనలో చేరడం ఖాయమని తెలుస్తున్నది.

కోనసీమ జిల్లాలోని రాజోలు నియోజకవర్గానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు బొంతు రాజేశ్వరరావు హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్‌తో భేటీ కావడం హాట్ టాపిక్‌గా మారింది. ఆయన జనసేనలో చేరబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. రాజోలు నుంచి జనసేన టికెట్‌పై గెలిచిన రాపాక వరప్రసాద్ వైసీపీ మద్దతుదారుగా నిలిచి ప్రస్తుతం కీలకనేతగా ఎదిగారు. దాంతో ఇక్కడ వైసీపీ సీనియర్ నేత బొంతు రాజేశ్వరరావుకు వైసీపీ టికెట్ దక్కడం ఇబ్బందికరంగా మారింది. దాంతో ఆయన జనసేన వైపు తన దృష్టిని మరల్చినట్లుగా చెప్తున్నారు.

వైసీపీ సీనియర్ నాయకుడు బొంతు రాజేశ్వరరావు 2014, 2019 ఎన్నికల్లో రాజోలు నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 ఎన్నికలలో కేవలం 700 ఓట్లతోనే ఓడిపోయారు. ఆయన కొద్దిరోజులు వైసీపీ ఇన్‌ఛార్జిగా కూడా వ్యవహరించారు. రాజేశ్వరరావు సేవలను గుర్తించిన పార్టీ అధిష్ఠానం ఆయనను పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ సలహాదారుగా నియమించింది. ప్రస్తుతం ఎలాంటి బాధ్యతలు, పదవులు లేకుండా ఉన్నారు. గత కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. వైసీపీ అధినాయకత్వం పట్ల అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను కలవడం ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఆయన జనసేనలో చేరేందుకే పవన్ కల్యాణ్‌ను కలిశారని నియోజకవర్గంలో టాక్ వినిపిస్తుంది.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.